## ధరణితో రైతులకు మేలు..



పాలకుర్తి నవంబర్ 20 : ధరణితో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ధరణి ఫోర్టల్‌ను రద్దు చేస్తే పూర్వకాలం నాటి పైరవీరుల రాజ్యం వస్తుంది. దీంతో దళారుల ప్రమేయం పెరిగి రైతుల భూములను గోల్‌మాల్ చేసే అవకాశం ఏర్పడుతుంది. కాంగ్రెస్ వాళ్లు మళ్లీ రైతుల మధ్య అగాధం పెంచే ప్రయత్నం చేస్తున్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థ వస్తే మళ్లీ రైతులకు గోస మొదలైనట్లే. పట్టాదారు స్థానంలో తిరిగి అనుభవదారు, మాన్యందారు కాలమ్‌లు పెట్టడంతో నిజమైన పట్టాదారుకు తిప్పలు తప్పవు. రోజుల తరబడి అధికారులు, లీడర్ల చుట్టూ తిరిగే రోజులు మళ్లీ తెస్తమని కాంగ్రెస్ అంటున్నది. ఏది ఏమైనా ధరణి వ్యవస్థ ఉండాలి.

*- పుర్మ రఘుపాల్‌రెడ్డి రైతు మల్లంపెల్లి పాలకుర్తి*

## ఎద్దేవుసం తెల్వనోడు రేవంత్..



దేవరుప్పుల, నవంబర్ 20: ఎవుసం మీద గడికోమాట మాట్లడుతడు.. అసలు రేవంతుకు ఎద్దేవుసం అంటే ఏందో తెలుసా.. పరాష్కాల మాటలా.. రైతులంటూ చులకనా.. ఓసారి రైతులకు మూడు గంటల కరెంటు చాలంటడు.. ఇంకోసారి 10హెచ్‌పీ మోటర్లంటడు. కాంగ్రెస్ వస్తే ఆయనిచ్చే మూడు గంటల కరెంటుకు తీగల మీద చద్దర్లు ఆరేయవలసిందే. ఇప్పుడు రైతులు సుఖంగ ఉన్నర్రా నాయనా.. మమ్మల్ని బాయిలదోయకు. ఇప్పుడిప్పుడే తెలంగాణలో నీళ్లు పుష్కలమైనయ్. కరెంటు దినాం ఉంటుంది. బోర్లు పోస్తున్నయ్. ఇంకేం కావాలయ్యా రైతుకు. ఎందుకు ప్రభుత్వాన్ని మార్వాలె. 10హెచ్‌పీ మోటర్ పెడితె ఖర్చు తడిసి మోపెడైతది. ట్రాన్స్‌పార్మర్లు పట్టపట్ట కాలిపోతయ్. మమ్మల్ని ఉన్నదున్నట్టు బతుకనియ్ రేవంతూ.

*- మహ్మద్ అఫ్జల్, రైతు, సీతారాంపురం, దేవరుప్పుల మండలం, జనగామ జిల్లా*





హైదరాబాద్ ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

## ‘ఎర్రబెల్లి’కి సింగరాజుపల్లి వాసుల మద్దతు

దేవరుప్పుల, నవంబర్ 20: సింగరాజుపల్లికి చెందిన ఓటర్లు హైదరాబాద్‌లో వివిధ వృత్తుల్లో ఉండగా వారంతా పాలకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు తమ మద్దతు తెలుపుతూ సోమవారం హైదరాబాద్‌లో ఓ చోట సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాగునీరు, తాగునీరు అవసరాలు తీర్చడం, పాలకుర్తిలో ఎర్రబెల్లి చేసిన అభివృద్ధిని చూసి మరోమారు కారుగుర్తుకు ఓటేసి ఎర్రబెల్లిని గెలిపించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మేకపోతుల నర్సింహులు, బీఆర్‌ఎస్ మండల నాయకులు కత్తుల సోమిరెడ్డి, అన్నారపు యాదగిరి, ఎల్లప్ప, దాసగోని భిక్షపతి, గడ్డం రాజు, నోముల వీరన్న, మేకపోతుల రవి పాల్గొన్నారు.





మంత్రి ఎర్రబెల్లికి మద్దతు తెలుపుతున్న పెద్దతండా మహిళలు

## ‘ఎర్రబెల్లి’కి మహిళల మద్దతు

పాలకుర్తి, నవంబర్ 20 : అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం బమ్మెర గ్రామపంచాయతీ పెద్దతండాకు చెందిన మహిళలు మద్దతు పలికారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లిని కలిసి మద్దతు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ఎట్లుండే.. రాష్ట్రం వచ్చినంక ఎట్లయిందని ఆలోచించి పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. దివ్యాంగుల సేవా సమితి నియెజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో సిరిసన్నగూడెం, వల్మిడి, ముత్తారం గ్రామాల్లో దివ్యాంగులు ట్రై సైకిళ్లతో విస్తృత ప్రచారం నిర్వహించారు.

### బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం

పాలకుర్తి మండల వ్యాప్తంగా సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి మంత్రి ఎర్రబెల్లిని ఆశీర్వదించాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు సోమేశ్వర్‌రావు, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- వరంగల్ ఎంపీ పసునూరితో కలిసి విస్తృత ప్రచారం



బంధన్‌పల్లిలో మంత్రి ఎర్రబెల్లికి గజమాలతో స్వాగతం పలుకుతున్న నాగేశ్వర్‌రావు

రాయపర్తి, నవంబర్ 20 : ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్తున్న మాటలను ప్రజలు నమ్మితే రాష్ట్రాన్ని కరువు రాజ్యంగా మార్చుకోవడం ఖాయమని బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మండలంలోని బంధన్‌పల్లి, కొత్తూరు, పెర్కవేడు, కొండాపురం, ఊకల్, గట్టికల్, జగన్నాథపల్లి, సన్నూరు, వెంకటేశ్వరపల్లి, శివరామపురం (ఆర్అండ్ఆర్ కాలనీ), మైలారం గ్రామాల్లో సోమవారం వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఫోక్ సింగర్ గొట్టే కనకవ్వ, జబర్దస్త్ ఆర్టిస్ట్ రాజమౌళి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు, డప్పుచప్పుళ్లు, కోలాట బృందాల నాట్యాలు, బతుకమ్మలు, బోనాలతో ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లోని ప్రచార సభల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి రా ష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంటల సాగుకు కరెంట్ సరఫరా విషయంలో అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్ర హం వ్య క్తం చేశారు. అరవై ఏళ్లలో ఆంధ్రా పాలకులు తెలంగాణను భ్రష్టు పట్టిచ్చారని తెలిపారు. మళ్లీ మోసపోతే గోస పడుతామన్నారు. ప్రచారాలకు వస్తున్న ప్రతిపక్ష పార్టీల నేతలను గత పదేళ్ల కాలంగా ఎక్కడ దాక్కున్నారని, కరోనా స మయంలో ఏమైపోయారో చెప్పాలని ఆయన ప్రశ్నించా రు. అనంతరం వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ప్రసంగించారు. బీఆర్‌ఎస్ ప్రచారంలో ఫోక్ సింగర్ గొట్టె కనకవ్వ, జబర్దస్త్ ఆర్టిస్ట్ రాజమౌళిల ఆటపాటలు, కామెడీ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. మండలంలోని కొండాపురం గ్రామంలోని చారిత్రక శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో మంత్రి ఎర్రబెల్లి సతీసమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల నాయకులు గుడిపూడి గోపాల్‌రావు, ఎర్రబెల్లి సురేందర్‌రావు, పూస మధు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు భూక్యా దీప్లానాయక్, కౌడగాని నాగేశ్వర్‌రావు, కందికట్ల స్వామి, చిన్నాల తారాశ్రీ రాజబాబు, బండి అనూషారాజబాబు, కోదాటి దయాకర్‌రావు, నార్లాపురం రాజు, చిన్నాల వనజా లక్ష్మీనారాయణ, గూబ యా కమ్మా ఎల్లయ్య, నలమాస సారయ్య, చెడుపాక కుమారస్వామి, లేతాకుల సుమతీ యాదవరెడ్డి, దొమ్మాటి సుభా ష్, కుల్లా వెంకన్న, బోంపెల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోరుతూ ప్రచారం



ప్రచారం చేస్తున్న జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ గాంధీనాయక్, జడ్పీటీసీ శ్రీనివాసరావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ బీఆర్‌ఎస్ శ్రేణులు సోమవారం మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాయి. మండలంలోని బీక్యానాయక్ పెద్ద తండాలో జీసీసీ రాష్ట్ర మాజీ చైర్మన్ ధరావత్ మోహన్‌గాంధీనాయక్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ గిరిజన యువజన విభాగం ఆధ్వర్యంలో బానోత్ మహేందర్‌నాయక్, లకావత్ వెంకట్‌నాయక్, లకావత్ సురేశ్‌నాయక్, లకావత్ నాగరాజునాయక్‌ల ఆధ్వర్యంలో కొండాపురం, జోగ్యా తండా, మేకల తండా, పెద్ద తండా బీ, దుబ్బతండాల్లో మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాలకుర్తిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, గూడూరులో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ముత్తారం, దర్దేపల్లి, మల్లంపల్లి, వావిలాల గ్రామాల్లో దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, జిలుకర శ్రీనివాస్, దిండిగాల్ల వెంకన్న, చిట్యాల సంధ్యారాణి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం ప్రచారం చేశారు.



తొర్రూరుకు వెళ్తున్న ముదిరాజ్‌లు

## తొర్రూరుకు తరలిన శ్రేణులు

దేవరుప్పుల, నవంబర్ 20 : పాలకుర్తి నియోజకవర్గ స్థాయి ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం సోమవారం తొర్రూరు మండల కేంద్రంలో జరుగగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి 650కుటుంబాలు తరలివెళ్లినట్టు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నర్ర సోమశేఖర్ తెలిపారు. సోమశేఖర్, దేవరుప్పుల మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బొందుగుల సోమయ్య మాట్లాడుతూ నియోజకవర్గ ముదిరాజ్ కుటుంబాలు కేసీఆర్ ప్రభుత్వానికి, పాలకుర్తిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లికి ఓటేసేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ మారబోయిన సత్తయ్య, కార్యదర్శి, కనకయ్య, బొందుగుల యాకయ్య, బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు మధుముదిరాజ్, నర్ర యాకయ్య ఉన్నారు.

## ‘ఎర్రబెల్లి’ మా దేవుడు..

పెద్దవంగర, నవంబర్ 20 : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కాన్వాయిగూడెం గ్రామానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రచార రథం సోమవారం వచ్చింది. అక్కడే ఉన్న దివ్యాంగురాలు కాసాని కొమలతతోపాటు ఆమె తల్లి సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు ప్రచార రథంపై ఉన్న చిత్రపటానికి మొక్కుతూ మా పాలిట దేవుడన్నారు. మా ఓటు మంత్రి దయాన్నకేనని ఆనందంతో ఉప్పొంగారు.

# గొల్లకుర్మల ప్రతి ఓటూ కారుగుర్తుకే

### రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందారుల అధ్యక్షుడు బక్క నాగరాజు



దేవరుప్పులలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు బక్క నాగరాజు

దేవరుప్పుల, నవంబర్ 20 : గొల్లకుర్మలకు ఆర్థిక రాజకీయ లబ్ధితోపాటు సంపదను పెంచిన కేసీఆర్ పక్షాన గొల్లకుర్మలు ఉన్నారని రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు బక్క నాగరాజు అన్నారు. మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో సోమవారం గొల్లకుర్మల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న 42వేల మంది గొల్లకుర్మలు ఐక్యంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావుకు మద్దతు తెలుపుతున్నట్టు ఆయన తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ సీఎం అయిన అనంతరం గొల్లకుర్మలకు విలువ, గౌరవం పెరిగిందన్నారు. మరోమారు కేసీఆర్‌ను ఆశీర్వదించేందుకు గొల్లకుర్మలు సమాయత్తమైనట్టు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పేర బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు కేటాయించగా ఇప్పటి వరకు రూ.7వేల కోట్ల విలువగల గొర్రెలను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. మరో రూ.3వేల కోట్ల విలువగల గొర్రెలను వచ్చే బీఆర్‌ఎస్ ప్రభుత్వం పంచుతుందన్నారు. ఇది యాది మరువకుండా యాదవులు అంతా కారుగుర్తుకు ఓటేసి పాలకుర్తిలో దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని నాగరాజు కోరారు. కార్యక్రమంలో గొల్లకుర్మల సంఘం నాయకులు వర్రె ఎల్లయ్య, పండుగ నారాయణ, పెంటయ్య, సుడిగెల హనుమంతు, నీలారపు వెంకన్న, తోటకూరి కిష్టయ్య, కాసాని ఎర్రయ్య, రమేశ్, కృష్ణ ఉన్నారు.